క్లుప్తంగా

వరికూటిని పరామర్శించిన రియాజ్



వరికూటిని పరామర్శిస్తున్న రియాజ్

సింగరాయకొండ: రైతు సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబును పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పఠాన్ రియాజ్ శనివారం ఆస్పత్రిలో వరికూటిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని దీక్షకు తన సంఘీభావం తెలిపారు.

పాఠశాలల తనిఖీ



తిమ్మారెడ్డిపల్లిలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ

హనుమంతునిపాడు: మండలంలోని మూడు పాఠశాలలను డిప్యూటీ డిఇఓ ఎం.శ్రీనివాసరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మారెడ్డిపల్లి, కూటాగుండ్ల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను విలీనం చేశారు. దీంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గ్రామస్తులతో మాట్లాడారు. విలీనం వల్ల ఎదురయ్యే విద్యార్థులను తల్లిదండ్రులతో మాట్లాడి వారి నుంచి సంతకాలుతీసుకున్నారు. నివేదికను ఆర్‌జేడీకి పంపిస్తామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్ రమణయ్య, కాంప్లెక్స్ చైర్మన్ నరసింహారావు ఉన్నారు.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థికి ఆర్థికసాయం



విద్యార్థినికి నగదుసాయం, బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పామూరు: మండలంలోని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని కాకర్ల మహేశ్వరి ఒంగోలు ట్రిపుల్ ఐటీకి 3వ విడత కౌన్సెలింగ్‌లో ఎంపికైంది. ఈసందర్భంగా శనివారం పాఠశాలలో హెచ్‌ఎం చావా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ సాధించిన విద్యార్థిని మహేశ్వరిని ఉపాధ్యాయులు అభినందించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఇంగ్లిష్ ఉపాధ్యాయిని ఎం విజయ విద్యార్థినికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేవీ భాస్కర్‌రెడ్డి, అట్లా వెంకటేశ్వర్లు, యస్.చైతన్య, మట్లే విజయ, దాసరి శ్రీలక్ష్మి, వి.రమేష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలకొండారెడ్డి మృతి తీరని లోటు



మాలకొండారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నేతలు

పామూరు: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుగ్గిరెడ్డి మాలకొండారెడ్డి(61) మృతి పార్టీకి తీరనిలోటని జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. ఇనిమెర్ల గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి మాలకొండారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. శనివారం ఆయన నివాసానికి వెళ్లిన జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు మాలకొండారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దీపం వెలిగించే దిక్కేది..?

- వెక్కిరిస్తున్న వీధి స్తంభాలు..
- ఏడాదిలో రూ.20 లక్షలు ఖర్చు చేసినట్లు లెక్కలు..?
- అయినా పట్టణంలో అంధకారం..
- పాత స్తంభాలకు వెలగని లైట్లు..
- కొత్త స్తంభాలకు బిగించని కొత్త లైట్లు



వెక్కిరిస్తున్న కొత్త విద్యుత్ స్తంభాలు



కనిగిరిరూరల్: అడివి పండింది.. కాకులు తిన్నాయి.. అన్న చందనా మారింది కనిగిరి మున్సిపల్ అధికారుల తీరు. లక్షల రూపాయాల నిధులు వెచ్చిస్తున్నట్లు నివేదికలు ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఆ ఫలితాలు కనిపించడం లేదు. వేగంగా పెరుగుతున్న కనిగిరి మున్సిపాటీలో తగిన మౌలిక వసతుల కల్పన అటుంచితే.. కనీసం దీపం వెలిగించే దిక్కు లేకుండా పోయింది. వందల కొద్ది కొత్త లైట్లు కొనుగోలు చేసినట్లు బిగించినట్లు లెక్కలు రికార్డుల్లోక్కి ఎక్కుతున్నా.. క్షేత్ర స్థాయిలో వాటి వెలుగులు కన్పించడం లేదు. అయితే ఆ చీకటి దందా ఎవరు చేస్తున్నారు.. అందులో ఎంత మంది పాత్రధారులు అనే సంగతిని పక్కన పడితే ప్రతి వీధిలో విద్యుత్ స్తంభాలకు దీపాలు కరువై అంధకారంలో ప్రజలు అల్లాడుతున్నారు.

ఆ 100 స్తంభాల వెలుగులు ఏవీ..?

నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ముందు కనిగిరి మున్సిపాలిటీకి 100 స్తంభాలు మంజూరైనట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించారు. వాటిని అవసరమైన వార్డుల్లో ఏర్పాటు చేశామని.. అన్ని వార్డుల్లో కొత్త లైట్లు వెలిగిస్తున్నట్లు కౌన్సిల్ సమావేశాల్లో, బహిరంగ సభల్లో మున్సిపల్ ఏఈలు ప్రకటించారు. అందుకు గాను పలు మార్లు నిధులు డ్రా చేసినట్లు సమాచారం. అయితే ఈ కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటులో గతంలో కొంత గడివిడికూడా జరిగింది. ఆ సంగతి అలా ఉంచితే నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి దాదాపు ఏడాది దాటింది. ఇప్పటికి 6కు పైగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. తమ వార్డులో వేసిన విద్యుత్ స్తంభాలకు లైట్లు బిగించండి మహాప్రభో అని వార్డు కౌన్సిలర్లు అనేక మార్లు మొత్తుకున్నారు. కొత్త లైట్ల సామాగ్రి మంజూరు పేరుతో నిధులు మంజూరు చేసకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ వార్డుల్లో వీధి లైట్లు వెలగక విద్యుత్ స్తంభాలు పాలకుల, అధికారుల తీరును వెక్కిరిస్తున్నాయి.

మతలబు జరిగిందా.. మరిచిపోయారా..?

కనిగిరిలో ఏడాది కాలంలో ఇప్పటి వరకు రూ.20లక్షల నిధులు విద్యుత్ పరికరాలు, సామాగ్రి, లైట్లు తదితర వాటికి ఖర్చు చేసినట్లు నివేదికలున్నాయి. తాజాగా మరో పది లక్షల మంజూరుకు ప్రతిపాదనలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024 ఫ్రిబవరి రూ.10లక్షలు, 2025 ఏప్రిల్‌లో రూ.10 లక్షలు, తాజాగా మరో రూ.10లక్షలు ఇచ్చేందుకు చెక్కు సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే వాటిని కొనుగోలు చేశారా లేదా..? నిజంగా కొనుగోలు చేస్తే ఎక్కడెక్కడ వినియోగించారు.. వినియోగిస్తున్నారనే ఆ వార్డు కౌన్సిలర్లకు కనీస సమాచారం లేదంటే అతిశయోక్తి కాదు. సచివాలయ అధికారులకు సైతం తెలియక పోవడం శోచనీయం. విద్యుత్ పరికరాలు, లైట్ల కొనుగోలు పేరుతో డ్రా చేసిన నిధులపై అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇందులో వాస్తవం ఎంతా అనేది పక్కన పెడితే ప్రజలు మాత్రం చీకట్లో మగ్గుతున్నది నగ్న సత్యం. పాత స్తంభాలకు లైట్లు వెలగకా.. కొత్త స్తంభాలకు కొత్త లైట్లు బిగించక వీధుల్లో అవి వెక్కిరిస్తున్నాయి. నూతనంగా వచ్చిన కమిషనర్ అయినా దీనిపై దృష్టి సారించి మున్సిపల్ ఏఈలతో, కౌన్సిల్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు ఎంత నిధులు దీనికి విద్యుత్ లైట్లకు, వైర్లకు, పరికరాలకు డ్రా చేశారు, ఎక్కెడెక్కడ వేశారు, సచివాలయాల వారీగా వెలగని పాత లైట్లు ఎన్ని, ఎన్ని కొత్త వీధి స్తంభాలకు కొత్త లైట్లు బిగించాలలి, ఈ సారి నిధులైనా సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పనులు చేయకుండానే నిధులు స్వాహా



పసుకుదురులో జంగిల్ క్లియరెన్స్ చేయిన దృశ్యం



అనంతవరం పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో జంగిల్ క్లీనర్స్ చేసినట్టు బిల్లు



శనివారం సాయంత్రం హడావిడిగా పనులు చేస్తున్న దృశ్యం

- జంగిల్ క్లియరెన్స్ చేయకుండానే రూ. 1,49,000 బిల్లు చెల్లింపు

టంగుటూరు: టంగుటూరు మండలం అనంతవరం పంచాయతీలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయకుండానే రూ.1,49,000 నిధులు పంచాయతీ కార్యదర్శి, అధికారులు, నాయకులు కలిసి స్వాహా చేశారు. వివరాల్లోకి పంచాయితీల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ పంచాయతీలు లక్ష్యంతో పంచాయితీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పంచాయతీ పరిధిలోనే పసుపుకుదురు, తాళ్లపాలెం, తేటుపురం గ్రామాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయకుండానే చేసినట్లుగా కాగితాలు సృష్టించి పంచాయతీ నిధులు దోచుకున్నారు. పసుపుకుదురు సమీపంలో జంగిల్ క్లియరెన్స్ రోడ్ల వెంబడి చేయకపోవటంతో ఇప్పటికీ రోడ్లు వెంబడి చెత్తాచెదారం కనిపిస్తోంది. అలాగే నాయకులు డ్రైనేజీలు పేరుతో, వీధిలైట్లు పేరుతో, తాగునీటి సరఫరా పేరుతో ట్రాక్టర్ల ద్వారా మంచినీటిని తోలుతున్నామని అందినకాడికి దోచుకుంటున్నారు. కానీ ఎక్కడా పనులు చేయకుండానే బిల్లులు చేసుకొని స్వాహా చేశారు. బాధ్యతగా పనిచేయాల్సిన అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవటం లేదని పసుపుకుదురు గ్రామస్తులు మండిపడుతున్నారు. పనులు చేయకుండానే బిల్లులు చేసిన అధికారులను, స్వాహా నాయకులపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా జంగిల్ క్లీనర్స్ చేయకుండా బిల్లులు స్వాహా చేశారని సోషల్ మీడియాలో రావడంతో శనివారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శి, గ్రామ టీడీపీ నాయకుడు హడావుడిగా పనులు ప్రారంభించారు.

లక్ష్మమ్మ భౌతికకాయానికి దద్దాల నివాళి



నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: స్థానిక కొత్తూరులోని వైఎస్సార్ సీపీ నాయకుడు తమ్మినేని రమణారెడ్డి తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. లక్ష్మమ్మ భౌతికకాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, అచ్చాల శ్రీను, యాళ్ల కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, అచ్చాల నర్సారెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ఈర్ల శ్రీను పాల్గొన్నారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): వెలిగండ్ల పంచాయతీ రిశుధ్య కార్మికుడు కొడవటిగంటి బాబును శనివారం వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. కాలు ఆపరేషన్ నిమిత్తం బాబుకు రూ.10 వేల ఆర్థికసాయం అందచేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, తాతపుడి సురేష్‌బాబు, పొల్లా సుబ్రహ్మణ్యం, జి.ఆదినారాయణరెడ్డి, వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ ఎన్నిక

టంగుటూరు: మండలంలోని జయవరం గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షునిగా ముంగర బాబురావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చుండి కోటయ్య, ఉపాధ్యక్షులుగా చుండి ప్రేమ్ కుమార్, ముంగర సురేష్, కార్యదర్శులుగా చింతగుంట్ల రమేష్, చుండి వాసు, చుండి చినరాజు, ప్రధాన కార్యదర్శులుగా మందా క్రాంతులు, కోశాధికారిగా పత్రా రమేష్, ప్రచార కార్యదర్శిగా చుండి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులుగా చాట్రగడ్డ రామారావు, ఇత్తడి వినోద్, బోడిపోగు రంజిత్, చుండి జేమ్స్, చుండి యాషియ్య, కుమ్మరిగుంట వంశీ, చుండి నరేష్, చింతగుంట్ల సుందరరావు ఎన్నికయ్యారు.

223 పొగాకు బేళ్లు తిరస్కరణ

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలంలో గరిష్ఠ ధర కేజీ రూ.280 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. పెద్దకండ్లకుంట, అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 973 బేళ్లను తీసుకురాగా 750 బేళ్లను కొనుగోలు చేసి 223 బేళ్లను తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.159, సరాసరి ధర రూ.246.52గా నమోదైంది.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి 931 బేళ్లను తీసుకురాగా 757 బేళ్లను కొనుగోలు చేసి 174 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.281, కనిష్ఠ ధర రూ.159, సరాసరి ధర రూ.215.45 పలికింది.

సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు



శీలం శ్రీనివాసరావు

కొండపి: కార్యాలయంలో సిబ్బంది అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారని తహసీల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం సాక్షి దినపత్రికలో 'సంతకం కావాలంటే డబ్బు కొట్టాల్సిందే' అన్న శీర్షికన కథనం వెలువడింది. కథనానికి స్పందించిన తహసీల్దార్ శ్రీనివాసరావు అర్జీదారులు ఏవైనా సమస్యలు ఉంటే తనను కనవాలని వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఎవరైనా నగదు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి సంతకాల కోసం, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయడం కోసం నగదు తీసుకున్నట్లు నా దృష్టికి వస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యాలయంలో ఎటువంటి వ్యక్తిగత పనులు చేసినా సహించేది లేదని హెచ్చరించారు.

కొండపిలో మోస్తరు వర్షం



సాయిబాబా గుడి ఎదురు నిలిచిన వర్షం నీరు

కొండపి: మండల కేంద్రమైన కొండపిలో శనివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. కురిసిన కొద్ది పాటి వర్షానికి కొండపిలోని పలు ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొండపి నుంచి పొదిలి వెళ్లే దారిలో స్టేట్ బ్యాంక్ సమీపంలో, అనకర్లపూడి రోడ్డులో సాయిబాబా గుడి ఎదురు దాదాపు గిలక లోతు వరకు నీరు, సచివాలయం ఎదురు, జెండా చెట్టు సమీపంలోని విష్ణాలయం వీధిలో, పలు ప్రాంతాల్లో నీరు నిలిచి నడక దారిన వెళ్లే ప్రజలు వాహనదారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. పేరుకే నియోజకవర్గం అని, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మంత్రి, అధికారులు ఇదే ప్రధాన రహదారి మీద ప్రయాణిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొండపిలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

పామూరు: ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామని తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు పేర్కొన్నారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో సర్వేనంబర్ 110 లో భూమిని ఇటీవల కొందరు దున్నారు. దీనిపై గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి అది ప్రభుత్వ భూమని నిర్ధారించి ఆ పొలంలో ప్రభుత్వ భూమిఅని బోర్డు ఏర్పాటుచేశారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతుంటే వెంటనే రెవెన్యూసిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.



దద్దాలకు స్వాగతం పలుకుతున్న సర్పంచ్ కటికల రిబ్కా, నేతలు

పాలనలో ప్రభుత్వం విఫలం

- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల(కనిగిరిరూరల్): ఇచ్చిన హామీలను అమలు చేయలేక.. అక్రమ కేసులతో డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతున్న కూటమి సర్కార్ ఏడాది పాలనలోనే అట్టర్ ఫ్లాప్ అయిందని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీలో శనివారం రాత్రి సర్పంచ్ కటికల రిబ్కా రత్నం, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల తిరుపతిరెడ్డిల అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల యాదవ్ మాట్లాడుతూ అధికారం కోసం అబద్ధపు హామీలు గుప్పించిన టీడీపీ, జనసేనా, బీజేపీ కూటమి నేతలు గద్దెనెక్కిన తర్వాత వాటిని విస్మరించారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్‌తో పాటు, మరో 148 హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. పథకాల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అక్రమ కేసులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు బయపడే పరిస్థితిలో లేరన్నారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలను ప్రజలను గమనిస్తున్నారని తగిన సమయంలో సరైన బుద్ధి చెప్తారన్నారు. చంద్రబాబు పాలన పై దృష్టి పెట్టకుండా వైఎస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల, నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మోసాలను వివరించారు. తొలుత గ్రామానికి చెందిన దద్దాలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, పాపబత్తిన నాగేశ్వరరావు, కటికట వెంకటరత్నం, కాకర్ల వెంకటేశ్వర్లు, తాతపుడి సురేష్‌బాబు, సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సైకం వెంకటేశ్వరరెడ్డి, నల్లబోతుల చెన్న కృష్ణయ్య, వెన్నా తిరుపతిరెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, ఆవుల భాస్కర్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, గోనా దానయ్య, ఎలికా నారాయణ, కె. వెంకట్రామయ్య, బొబ్బా వెంకటరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, కత్తెర వెంకటేశ్వరరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, రామణ భాస్కర్‌రెడ్డి, అయిమల్ల నాగమణి, ముక్కు వేణు గోపాల్‌రెడ్డి, నాగయ్య, జేమ్స్, తాతపుడి నాని,రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గుడిపాటిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న కాకర్ల కోటయ్యకు రూ 10 వేలు ఆర్థిక సాయంను పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అందచేశారు.

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నాయకులు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థానంలో నీ నెల 10న జరగనున్న కళ్యాణ మండప శంకుస్థాపనకు హాజరు కావాలని ఆహ్వానపత్రిక అందజేశారు.



క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ, ఇతర నేతలు

బిడ్డలకు తల్లిపాలు దివ్య ఔషధం



కొత్తపల్లెలో అవగాహన ర్యాలీ

పామూరు: తల్లిపాలు బిడ్డలకు దివ్య ఔషధంతో సమానమని ఇన్‌చార్జి సీడీపీఓ పి.లావణ్య అన్నారు. మండలంలోని కొత్తపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జాతీయ తల్లిపాల వారోత్సవాలను సూపర్‌వైజర్లు గోళ్ల పద్మజ అధ్యక్షతన నిర్వహించారు. ఇన్‌చార్జి సీడీపీఓ లావణ్య మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలన్నారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. స్వయంకృషి స్వచ్ఛందసేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ షేక్.నాయబ్‌రసూల్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపి: పుట్టిన అరగంట లోపు తల్లిపాలు పట్టించాలని సీడీపీఓ సుశీలదేవి అన్నారు. మండలంలోని పెరిదేపి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ విక్టోరియా రాణి, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

కనిగిరిరూరల్: సీపీఐ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటి సారిగా ఒంగోలులో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ అన్నారు. స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో శనివారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలతో కె.శ్రీదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సందర్భంగా సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 25 వరకు సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నట్లు తెలిపారు. మహాసభల్లో వెయ్యి మంది కళాకారులు, 100 గొంతులు, 100 డబ్బులతో ఉత్సాహ భరిత వాతావరణంలో జరుగుతాయని చెప్పారు. ఈ రాష్ట్ర మహాసభలకు గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, వందేమాతం శ్రీనివాస్, నల్లపూసల బాబ్జి, ఏపూరి సోమన్న లాంటి ఎందరో ప్రముఖ కళాకారులు హాజరువుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు, కార్మిక వర్గాలు హాజరువుతున్నట్లు తెలిపారు. సమావేశంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు కుమారి, మానస, దీపిక, జులేఖ, పాఠశాలల ఆయాల సంఘం జిల్లా నాయకురాలు దాసరి సునితా, మహిళా సంఘ నాయకురాలు ఎస్‌కే బషీరా, రామనబోయిన అంజమ్మ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.